RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 75 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7 శనివారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## భూ భారతి చట్టం రైతుల పాలిట చుట్టం

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- అక్బర్ పేట భూంపల్లి మండల తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి.




అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్, 6,(నగర నిజం): తాళ్లపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కొత్త ఆర్.ఓ.ఆర్ భూ భారతి 2025 చట్టం రైతుల పాలిట చుట్టం లాగా పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంలో అక్రమాలకు తావు లేదని తెలిపారు. ఈ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు తీరుతాయని భావితరాలకు సమస్యలు రాకుండా ప్రతి రైతుకి సమస్య తీర్చే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించబడిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ తెలిపారు. అక్బర్ పేట భూంపల్లి మండల తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.6వ తేదీన నగరం, బేగంపేట, 9వ తేదీన రామేశ్వరంపల్లి, భూంపల్లి, 10వ తేదీన చిన్న నిజాంపేట, 11వ తేదీన పోతారెడ్డిపేట, 12వ తేదీన బొప్పాపురం, 13వ తేదీన రుద్రారం,16వ తేదీన చౌదర్పల్లి, 17వ తేదీన మోతే, 18వ తేదీన జంగాపల్లి, 19వ తేదీన అల్మాస్పూర్, 20వ తేదీన వీరారెడ్డి పల్లి గ్రామాలలో గ్రామపంచాయతీల వద్ద భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కూడా వెళ్లి డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపరి రమేష్, బోడోల్ల దేవరాజు, వెలుపుల నరసింహులు, గోపరి స్వామి, గౌడుగుపల్లి బిక్షపతి, గోపరి యాదగిరి మరియు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి

- విద్యార్థులకు టెస్ట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ తో పాటు ఈ సారి తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా అందజేస్తుంది
- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు-ప్రైవేట్ పాఠశాలలు వద్దు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ ప్రసాద్.



అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్ ,6,(నగర నిజం): తాళ్లపల్లి గ్రామంలో బడి-బాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. పాఠశాలలలో కరెంటు, టాయిలెట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపరచిందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత టెస్ట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ తో పాటు ఈసారి ప్రజా ప్రభుత్వం నోట్ బుక్స్ కూడా ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు -ప్రైవేట్ పాఠశాలలు వద్దు అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్ పద్మ, పంచాయతీ సెక్రెటరీ అమరేష్, అంగన్వాడి టీచర్ పాతూరి వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ గోపరి స్వామి, గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్,6,(నగర నిజం): శ్రీ లక్ష్మి గార్డెన్ పెద్ద నిజాంపేట లో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బక్కన్నగారి మంజుల లింగం గౌడ్ కుమారుడు శ్రావణ్ గౌడ్ - మనస్విని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, సీనియర్ నాయకులు తాడెం వెంగళరావు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పుస్తే మట్టెలు అందజేత

- నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ , 6,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ సౌజన్యంతో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ,అందులో భాగంగా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన నవ వధువు వివాహానికి మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని త్వరలో ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం ఉన్నదని వారి జన్మదినం పురస్కరించుకొని ముందస్తు సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,నాయకులు మర్కంటి కనకయ్య, గుంటుకు రాజు,ఆర్ కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ , 6,(నగరనిజం) :గజ్వేల్ పట్టణంలోని రైల్వే బ్రిడ్జి, వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఐపీఎస్ మేడమ్ ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు.... డిఇఓ రమేష్ కుమార్....




నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రమ్) జిల్లాలో ప్రారంభమైన బడిబాట, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని డి ఈ ఓ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తాడూరు, వెల్దండ, కల్వకుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ రమేష్ కుమార్, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు.

**● ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ....**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డీఈఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు అందజేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు.అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మన పాడు నరసింహులు, యంఈఓలు శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం తండాలో ఘనంగా బడిబాట కార్యక్రమం



**కొల్లాపూర్ జూన్ 6 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పాన్ గల్ మండలంలోని అన్నారం గ్రామం ప్రభుత్వం డి ఎన్ టి ప్రాథమిక పాఠశాల అన్నారం తండాలో ఘనంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచ్యానాయక్, ఉపాధ్యాయులు ఎర్రం చెన్నమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల లలిత, అంగన్వాడీ నిర్మల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**



# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు అల్లంపల్లి జంగయ్య
- యాచారం తహశీల్దార్ అయ్యప్పకు సీపీఐ(ఎం) వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 6 ( నగరనిజం ) : దళితుల కోసం కేటాయించిన భూమిని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు అల్లంపల్లి జంగయ్య అన్నారు. యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో దళితుల కోసం కేటాయించిన రెండు ఎకరాల భూమిని వెంటనే అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య మాట్లాడుతూ... గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం దళితుల ఇండ్ల స్థలాల కోసం రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేయడం జరిగింది, కానీ ఇప్పటికీ దళితులకు పంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. కాబట్టి వెంటనే అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు సిహెచ్ సత్యం, గిరికాంత్, నాయకులు అర్చన నరసింహ, జంగయ్య, జిల్లా శేఖర్, కాటమరాజు నాగరాజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8,9 వ తేదీలలో చేప మందు ప్రసాదం పంపిణీ

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్




హైదరాబాద్ జూన్ 6 (నగరనిజం న్యూస్ ) ఈ నెల 8 ,9 వ తేదీలలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో చేప మందు ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్లు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు శుక్రవారం హ్గంది భవన్ లో మీడియా సమావేశం లో ,మాట్లాడుతూలి గత 175 సంవత్సరాల నుంచి ఉబ్బసంతో బాధపడుతున్న వారికి చేప మందు ప్రసాదం బత్తిని కుటుంబ సభ్యుల ద్వారా ఇవ్వడం జరుగుతుందిలి చేప మందు ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళిక తో గతంలో కంటే ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తిలిపారు. గతంలో 32 క్యూ లైన్లు ఉంటే ..ప్రస్తుతం 42 క్యూ లైన్లు ఏర్పాటు చేశామని,అధికారులను సమన్వయం చేసి ఫిషరీస్ డిపార్ట్ మెంట్ ద్వారా లక్షకు పైగా చేప పిల్లల ప్రసాదం పంపిణీ చేయబోతున్నామన్నారు.గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా చేప ప్రసాదం మందు పంపిణీచేస్తున్నామని, టీ పిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ఏ కోశానా సమస్యలు తలెత్తకుండా చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చేప మందు ప్రసాదం కోసం బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక ,జమ్మూ కాశ్మీర్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేశామని, ఎంతమంది వచ్చిన చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై చేప మందు ప్రసాదం వినియోగించుకోవాలని మెట్టు సాయికుమార్ విజ్ఞప్తి చేసారు.చేప మందు ప్రసాదం కోసం సమయనుసారం ప్రత్యేక టోకెన్లు ఇస్తున్నామన్నారు.

# సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 ( నగరనిజం ) : రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని వారికి తెలిపారు. అందులో ముగ్గురు రైతులు మేం ముగ్గురం అన్నదమ్ములం తమకు ఉన్న భూమి ఒక్కరి పేరుమీదకు మారిందని ఒక్కరికే రైతు భరోసా వస్తుందని, భూమి ముగ్గురి పేర్ల మీదకు మార్చాలని, అట్టి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు తెలిపారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఒకరి భూమికి ఉన్న హద్దులు, గట్టు, బాట లేకుండా ఆక్రమించుకొని సాగు చేయడం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు కలెక్టర్ స్పందిస్తూ అట్టి భూమిని సర్వేయర్ తో సర్వే చేయించి హద్దులు, గట్టు ఏర్పాటు చేయించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో కలెక్టర్ వెంట షాద్ నగర్ ఆర్డీఓ సరిత, తహాశీల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహాశీల్దార్ జంగయ్య, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# దేవనార్ బ్లైండ్ స్కూల్‌ను విద్యార్థులకు రెడ్‌క్రాస్ బృందం ఆహారం పంపిణి





హైదరాబాద్ జూన్ 6 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్ జిల్లాల రెడ్‌క్రాస్ ఆద్వర్యం లో బేగంపేటలోని దేవనార్ బ్లైండ్ స్కూల్‌ను సందర్శించి అంధ పిల్లలకు ఆహారం మరియు పాల ప్యాకెట్లను పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ సిని నటులు మురళి మోహం ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు బోజన పంపిణి చేసారు.అలాగే రెడ్‌క్రాస్ బృందం చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి , యూత్ కన్వీనర్ మణిదీప్ మరియు మీడియా కన్వీనర్ నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిని నటులు మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో దేవనార్ బ్లైండ్ స్కూల్‌మరింత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్



కొల్లాపూర్ జూన్ 6 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు కొల్లాపూర్ పట్టణంలో ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులను దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ పిలుపునిచ్చారు శుక్రవారం శిక్షణా తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతులలో దళితులపై జరుగుతున్న దాడులు దళితులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు దళిత చట్టాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. మతోన్మాద చర్యలతో దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని అంటరానితనం కులవివక్షత అలాగే కొనసాగుతున్నదని దీనిపై భవిష్యత్ పోరాటాలకు ఈ శిక్షణ తరగతులలో రూపకల్పన చేస్తామని అన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను ప్రభుత్వ అధికారులు అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తిని రాజు ఉపాధ్యక్షులు సంజీవ్ సురేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన కురిమిద్ద విద్యార్థులు





ఇబ్రహీంపట్నం, జూన్ 6 (నగరనిజం) : పేద విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ఆధారంగా ఇచ్చే నేషనల్ మెరిట్ స్కాలర్ షిఫ్ ( ఎన్ఎంఎంఎస్ ) కు యాచారం మండల పరిధిలోని కురిమిద్ద పాఠశాల నుండి మేఘన, మనీషలు ఎంపికయ్యారని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రతిభ పరీక్ష ద్వారా దీనికి ఎంపిక చేస్తారని వారు తెలిపారు. ఈ విద్యార్థులకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయల చొప్పున ఉపకార వేతనం 9వ తరగతి నుండి 12 వ తరగతి వరకు వారి బ్యాంకు ఖాతాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జమ చేయబడుతుందని వారు తెలిపారు. 4 సంవత్సరాలకు గాను ఎంపికైన విద్యార్థులకు రూ.48 వేల రూపాయలు అందుతాయని వారు అన్నారు. తద్వారా వారు మధ్యలో చదువు మానకుండా కొనసాగిస్తారని అన్నారు. ఈ ఉపకార వేతనం వారి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు మేఘన, మనీష లను వారిని ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# సాయి గీత ఆశ్రమంలో ఉచిత ఆస్థమా వైద్య శిబిరం







మేడ్చల్ జూన్ 6 (నగర నిజం) మేడ్చల్ సాయి గీత ఆశ్రమం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన ఆదివారం రోజు ఉదయం 9:00 గంటల నుండి మృగశిర కార్తి ప్రారంభం సందర్భంగా ఆస్థమా వ్యాధిగ్రస్తులకు సాయి గీత ఆశ్రమం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సాయి గీత ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు ఈ శిబిరం ముఖ్యంగా ఆస్థమా, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారి కోసం ఏర్పాటు చేస్తున్నట్లు. మృగశిర నాడు ఇచ్చే ప్రత్యేక మందును తీసుకోవడం వల్ల, ఆస్థమా లాంటి సమస్యల నివారణకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఈ అరుదైన అవకాశాన్ని అందరూ వినియోగించుకుని, ఆస్థమా సమస్యలను నివారించేందుకు ముందుకు రావాలని కోరారు.

అధిక సమాచారం కోసం సంప్రదించండి: 9095383940 / 9491248247.

# సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్టా తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు

- జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కు ఈటెల రాజేందర్ వివరణ



హైదరాబాద్, జూన్ 6 (నగరనిజం) : కేబినేట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ తెలిపారు. సాంకేతిక కమిటీ, కేబినెట్ కమిటీ సిఫార్సు మేరకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ను జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విచారించింది. విచారణ ముగిసిన అనంతరం రాజేందర్ మీడియాతో మాట్లాడారు. సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్టా ప్రాజెక్టు లోకేషన్ తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు చేశామన్నారు. నిధుల కొరత దృష్టా కాళేశ్వరం కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, ప్రారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డిపిఆర్‌లో ఉందని స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా? అని ఈటెలను కమిషన్ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను ఇవాళ కమిషన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది.

# పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది...

- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 6: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హిందూ సంఘటన్ ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతి.. మహా గణపతి పోస్టర్ ను, కేవిఎం వెంకట్ ఆధ్వర్యంలో "మొలక బాలల మాసపత్రికను" ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మొక్కను నాటారు. అదేవిదంగా పెద్దేముల్ మండలం మన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి నిఖిత జాతీయ స్థాయిలో బాక్సింగ్ లో రాణిస్తున్న శుభ సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యేసన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ రోడ్ పరిధి లోని ప్రగతి మోటో అంపియర్ నూతన ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూం ను ప్రారంభించిన అంపియర్ కంపెనీ నేషనల్ సేల్ సెట్ సభ్యసాచి.



నాగోల్ జూన్ 6 (నగర నిజం) : ఉప్పల్ రోడ్డు పరిధిలోని ప్రగతి మోటో ఎంపైర్ ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూమ్ ను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపైర్ కంపెనీ నేషనల్ సెల్ సెట్ ప్రతినిధి సభ్యసాచి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూమూడు రకాల వేరియంట్ తో ఎలక్ట్రికల్ స్కూటర్లు అందుబాటు లో ఉన్నాయని అన్నారు. హైదరాబాదు లో ఇది మూడో బ్రాంచ్ అని భవిష్యత్తు లో మరిన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.160 దేశాల లో అంపియర్ అనే కంపెనీ వర్క్ చేస్తుందని తెలిపారు. ఎలక్ట్రికల్ లో సేపేస్ట్ బ్యాటరీ ను తయారు చేయడం లో తమ కంపెనీ ముందంజలో ఉందని అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్క కస్టమర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పై దృష్టి సారిస్తున్నారని ఈ అవకాశాన్ని తమ కంపెనీ సద్వినియోగం చేసుకుంటుందని అన్నారు.కస్టమర్లకు ఏమైనా మైనర్ ప్రాబ్లమ్స్ ఉంటే కూడా ఇంటికి వెళ్లి సర్వీస్ అందిస్తామని షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రగతి మోటార్స్ వెంకట్ రెడ్డితెలిపారు.ఈ కార్యక్రమంలోసభ్య సాచి,నేషనల్ సేల్ సెట్ హ్యాపీ పియర్ ,ప్రణేష్ జోనల్ సేల్స్ మేనేజర్ ,వెంకట్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ప్రగతి మోటార్స్, ఇంద్ర నిల్ రీజినల్ సేల్స్ మేనేజర్,సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత



చౌటుప్పల్ జూన్ 6 (నగర నిజం) : మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ లో వివిధ గ్రామాలకు, మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి 40 సీఎం రిలీఫ్ ఫండ్ 38 చెక్కులనుఅందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ మాత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం



మర్కుక్ మండలం, జూన్ , 6,(నగర నిజం): పాములపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గ మాత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అందరికీ మంచి ఆయురారోగ్యాన్ని అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నాము.అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని అన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీరామ్ కృష్ణ, కదుల్ల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ నీవు బీజేపీ ఎంపీవా..బిఆర్ఎస్ పార్టీ లీడర్ వా..?

- ఈటెల రాజేందర్ కేసీఆర్ కి కమిషన్ ముందు క్లీన్ చీట్ ఇచ్చారు
- దీనికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి
- త్వరలోనే కాళేశ్వరం లోని అక్రమాల గుట్టు విప్పుతా..
- సూటిగా ప్రశ్నించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ జూన్ 6 (నగరనిజం న్యూస్ ) ఈటెల రాజేందర్ నీవు బీజేపీ ఎంపీ వా..బిఆర్ఎస్ పార్టీ లీడర్ వా..?అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ .బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కేసీఆర్ కి కమిషన్ ముందు క్లీన్ చీట్ ఇచ్చారని దీనికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని జగ్గ రెడ్డి డిమాండ్ చేసారు.ఈటెల స్టేట్మెంట్ నీ కిషన్ రెడ్డి సమర్థిస్తున్నారా..? వ్యతిరేకిస్తున్నా రా..?పదేళ్ళగా మోడీ..అమిత్ షా లు కాళేశ్వరం బిఆర్ఎస్ కి ఏటీఎం గా మారింది అని అన్నారు... దానికి కట్టుబడి ఉన్నారా..?అని పేర్కొన్నారు. రెండిటికి సమాధానం చెప్పండి కిషన్ రెడ్డి సమాదానం చెప్పాలన్నారు.గతం లో పిసిసి చీఫ్ గా ... సీఎం రేవంత్ అయ్యాక కూడా కాళేశ్వరం పై ఒకటే విధానం తో ఉన్నారుఅందుకే కమిషన్ విచారణ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ క్లియర్కమిషన్ విచారణ లో నీ మెడకు చుట్టుకుంటుంది అని కేసీఆర్ తో కమిట్ అయ్యావా..? అని ప్రశ్నించారు.ఇది కూడా కిషన్ రెడ్డి కి చెప్పి కమిట్ అయ్యివేమో అని కాంగ్రెస్ పార్టీ కి అనుమానం ఉందన్నారు.బీజేపీ డిల్లీ డైరెక్షన్ లోనే ఈటెల కేసీఆర్ కి క్లీన్ చిట్ ఇచ్చారా అనే అనుమానం కూడా మాకు ఉందని,మొదటి నుండి సీఎం రేవంత్... మంత్రి ఉత్తం కాళేశ్వరం పై ఎప్పటికప్పుడు అక్రమాలు బయట పెడుతున్నారు ప్రజల సొమ్ము కాపాడే ప్రయత్నం చేస్తున్నారుకాళేశ్వరం పై అప్పుడెప్పుడో టెంప్ట్ అయ్యా.. త్వరలోనే కాళేశ్వరం లోని అక్రమాల గుట్టు విప్పుతా..ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు

# కోలకత్తా నుండి 18 నెలల క్రింద తప్పిపోయిన యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత

## పాత్రికేయుడు షాలిమార్ ఎండి అజీమ్, పాలకొండ ప్రవీణ్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి జూన్ 6 నగర నిజం నందిగామ మండల పరిధిలోని బైపాస్ రోడ్డులో మతిస్థిమితం లేకా యువకుడిని గమనించిన తెలంగాణ కెరటం విలేఖరి పాలకొండ ప్రవీణ్ గౌడ్ మరియు మిత్ర బృందం యువకుడిని చేరదీసుకుని వివరాలు సేకరించి కోల్కత్తా కు చెందినవాడినని సమాచారం ఇచ్చాడు . మిగతా వివరాలు తెలుపలేని పరిస్థితిలో ఉన్న యువకుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్కత్తా ఆధారంగా అక్కడి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. అయినా ఫలితం లేదు అక్కడి పోలీసులు హౌరా పోలీస్ స్టేషన్ కు సంప్రదించారు. మరి ఐదారు పోలీస్ స్టేషన్లకు సంప్రదించి యువకుడి ఫోటోలు పంపించానన్నారు. యువకుడిని రోజంతా వెంబడి ఉంచుకొని 6 జూన్ మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు సమాచారం అందింది అన్నారు. హుటా హుటిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ తెలంగాణకు చేరుకోవడం జరిగిందన్నారు . యువకుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మనసున్న మహారాజులని కొనియాడారు. మా కుమారుని చేరదీసి అప్పజెప్పినందుకు పాలకొండ ప్రవీణ్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రవీణ్ ను అక్కడి పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేక్కొండ ఆనంద్ గౌడ్ (సూర్య పత్రిక), పత్రిక విలేఖరి ఎండి అజీమ్, జానకిరామ్, హరి (మెన్స్ వేర్ ) తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 10న బీసీ రిజర్వేషన్ సదస్సుకు తీన్మార్ మల్లన్న రాక



ఖమ్మం: జూన్ 6, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : ఖానాపురం హవేలీ, పూలే అంబేడ్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముందదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . ఆకుల గాంధీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్డు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . రేపు జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గారితో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ దేవి , టీవీ రాజు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , పసుపులేటి నాసరయ్య , పెరుగు వెంకటరమణ యాదవ్ , మట్టి ప్రసాద్ , దక్కలి సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# మూడ్. సోటి మృతదేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: జూన్ 6, ( నగర నిజం బ్యూరో):ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ కాలనీ కి చెందిన మూడ్. సోటి (60),ఈ రోజు తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో ఖమ్మం లోని గవర్నమెంట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందింది. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం సాయి ప్రభాత్ నగర్ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.హరినాథ్,సామా,శివ,విజయ్,కళ్లెం.శేష్ రెడ్డి,అర్షద్,వెంకటేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఉన్నది ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ శానిటేషన్ విభాగం నందు యాజమాన్యం వైఖరి




ఖమ్మం: జూన్ 6, ( నగర నిజం బ్యూరో ):నిన్నటి రోజు నుండి శానిటేషన్ విభాగమందు పనిచేస్తున్న పేషంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ , గార్డెన్ వర్కర్స్ , శానిటేషన్ ఆయమ్మలు అందరూ కలిసి 259 మంది సమ్మెలో రెండో రోజు పాల్గొనడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి గవర్నమెంట్ హాస్పటల్ సూపరిడెంట్ ఆర్.ఎం.ఓ లు , కనీసం శానిటేషన్ కాంటాక్ట్ విభాగం మీద చీమకుట్టినట్టు కూడా లేకుండా తమ వైఖరితో తమ విధులు తమరు చేసుకుని వెళ్ళిపోతున్నారు. రోజు సుమారుగా రెండు వేల మందికి నడుస్తున్న...... ప్రభుత్వ ఆస్పటల్ నందు అనేక ప్రాంతాల మారుమూల నుండి వస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకోకుండా వచ్చి ఏసి గదులకే నిమిత్తమై వారికి కేటాయించిన గవర్నమెంట్ హాస్పటల్ డైట్ నుండి భోజనాలు అల్పాహారాలు కాఫీలు తాగుకుంటూ సమయం గడుపుకుంటూ వెళ్తున్నారు తప్ప పరిష్కారం మార్గంగా ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు అని కాంటాక్ట్ కార్మికుల ఆవేదన. ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ముగ్గురు మంత్రులు ఉన్న అతిపెద్ద ప్రభుత్వ ఆస్పటల్ లోనే ఇటువంటి దుస్థితి ఉన్నందువలన ప్రజలు స్థానిక కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల మే 6 7 తారీకుల్లో ధర్నాలో ఉన్నప్పుడు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారు ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గారు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా ఉన్నంత అధికారులు అయినటువంటి కలెక్టర్ గారు , జాయింట్ కలెక్టర్ గారు అందరూ వచ్చి అప్పుడు మే నెల లో సమ్మెలో ఉన్నప్పుడు మే 16 వ తారీఖున మీ అందరి జీతాలు వేపిస్తాము అని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేశారు. కానీ ఈరోజు జూన్ ఆరో తారీకు వచ్చిన కనీసం మా యొక్క జీతాలు గురించి పట్టించుకున్న విధానము లేదు అని కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది ఒంటరి మహిళలు ఈ యొక్క పనిని నమ్ముకొని బతుకులు వెళ్లదీసుకుంటూ ఉంటున్నారు. గత మూడు నెలల నుండి కనీసం వేతనాలు ఇప్పించకుండా ఇంకా డ్యూటీలు చేయాలి లేనియెడల మీ అందరిని విధులనుండి తొలగించి కొత్త వారిని తీసుకుంటాము అని కార్మికుల పైన జూలం చేస్తున్నారు తప్ప కార్మికుల సమస్యను పరిష్కారం దిశగా ఏ మాత్రం ప్రయత్నాలు చేయటం లేదు. అధికారం చేతిలో ఉన్నందువలన శానిటేషన్ విభాగం కార్మికులు జీతాలు గురించి విధులు ఆగి నిరసన తెలిపిన మరుక్షణమే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్మికుల్ని ఆస్పత్రికి పిలిపించి వారి చేత పనులు చేయించుకుంటున్నారు తప్ప ఎప్పటినుండో 20 , 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్య గురించి మాత్రం ఆలోచన చేయడం లేదు అని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సారి జరగబోయే ఈ సమ్మె తాడో పేడో తెలుసుకోవాలని కార్మికులు కఠినముగా కూర్చున్న యాజమాన్యం మాత్రం కనీసం కార్మికుల దగ్గరికి వచ్చి పరిష్కారం దిశగా మాట్లాడటం లాంటి కార్యక్రమాలు కూడా చేయడం లేదు. అందుకనే కార్మికులు అందరూ ఈ నెల 09-06-2025 సోమవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న శానిటేషన్ కాంటాక్ట్ విభాగంలో. పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ గార్డెన్ వర్కర్స్ శానిటేషన్ ఆయమ్మలు అందరూ కలిసి హైదరాబాద్ డీ ఎం ఈ ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధమవుతున్నారు అని నేడు సమ్మె మద్దతుగా వచ్చినటువంటి సిఐటియు నాయకులు విక్రమ్ విష్ణువర్ధన్ రెడ్డి కట్టకూరి ఉపేందర్ వెంకటరమణ విజయమ్మ టి యు సి ఐ నాయకులు నాయకులు రామయ్య , శ్రీను అంబేద్కర్ జగదీష్ రావులమ్మ ఎన్ సత్యవతి హరీష్ రేణుక భవాని సరళ వసంత జ్యోతి సుభద్ర అనీల్ మహేష్ అజారుద్దీన్ స్నేహిత్ శ్యాము మహేష్ ఉపేందర్ షబ్బీర్ తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్దాపూర్ గ్రామంలో పాడి పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు -డాక్టర్ దేవిరెడ్డి అమ్దాపూర్ వి.ఎ.ఎస్



మొయినాబాద్, జూన్ 06(నగర నిజం):శుక్రవారం అమ్దాపూర్ గ్రామంలో పశువులలో లంపీ స్కిన్ వ్యాధి ( ముద్ద చర్మం వ్యాధి) పశు వులలో వ్యాప్తి చెందకుండా, అరికట్టడానికి ఉచితంగా టీకాలు గోజాతి పశువులు అన్నింటికీ ఇవ్వడం జరిగింది . పశువులు లో గురక వ్యాధి రాకుండా మరియు ముద్ద చర్మం వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు పశువులు కు అందుబాటులో ఉన్నవి. రైతులు అంత సద్వినియోగం చేసుకోవాలని మనవి కావున రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొరారు.

# శ్రీనివాసులగూడెం గ్రామంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి జూన్ 6 నగర నిజం: నందిగామ మండలంలోని శ్రీనివాసులగూడ గ్రామంలో ఆంజనేయస్వామి ధజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మురళీ యాదవ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి. కట్న రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్, చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్, మాజీ సర్పంచులు గోవింద్ అశోక్,పాట్వరి శ్రవణ్,దామోదర్ రెడ్డి,నర్సిములు, చంద్ర రెడ్డి, మాజీ ఎంపిటిసి కట్న శ్రీశైలం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్, హన్మంత్ రెడ్డి, రాంరెడ్డి,మొయినోదిన్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి క్రిష్ణ,ఈదులపల్లి గణేష్ గౌడ్,రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి,యాదగిరి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శివ చారి,అబ్బాస్, కోరె రాజు, బండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి శేషులు కొమరవెల్లి పెంటయ్య జ్ఞాపకార్థం పులిహోర పంపిణీ కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్, 6 ,(నగర నిజం): గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద శుక్రవారం కీర్తిశేషులు కొమురవెల్లి పెంటయ్య వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కొమురవెల్లి వజ్రమ్మ వారి కుమారుదు,కోడలు కొమురవెల్లి సుధాకర్ రమాదేవి,మనుమడు మనుమరాలు సాయి సుధీర్, సాయి తేజస్వి మరియు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, కీర్తి శేషులు కొమరవెల్లి పెంటయ్య జ్ఞాపకార్థం పులిహోర పంపిణీ చేసిన కొమురవెల్లి సుధాకర్ రమాదేవి దంపతులు అభినందనీయులు అని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ కొమరవెల్లి సుధాకర్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, డాక్టర్ కుమారస్వామి,లయన్ దొంతుల సత్యనారాయణ, తుమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం....

**• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 6:::: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంటపాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. తాండూరు నియోజకవర్గ పరిధిలో గల దాదాపు 256 ప్రభుత్వ పాఠశాలకు, అలాగే పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వంట పాత్రలను ఏజెన్సీ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



**• ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..**

ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో నమ్మకం ఏర్పడే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు.. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,దీనితో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో దాదాపు 256 పాఠశాలకు వంట పాత్రలను పంపిణీ చేయడం కూడా హర్షించదగ్గ విషయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాలా, యాదాద్రి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, సురేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ శంకర్ నాయక్, ఎంఈఓ వెంకటయ్య, దూస రాములు, ఉపాధ్యాయులు రామ్ నర్సింహారెడ్డి, శివ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారెడ్డి గూడలో రెవెన్యూ సదస్సు పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 6 నగర నిజం :నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులనీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుందనీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోందన్నారు. భూభారతి సదస్సులు - ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం చేసేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని అన్నారు. అనేక సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయనీ వివరించారు. పదేళ్ల బీఆర్?ఎస్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూ సమస్యల్లో చిక్కుకున్నారని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో నాడు చోటుచేసుకున్న తప్పులను సరిచేసి, భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు మాజీ వార్డు సభ్యులు గ్రామ రైతులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఘనంగా ముగింపు కార్యక్రమం




ఎల్బీనగర్, జూన్ 6 (నగర నిజం) :ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న యువ క్రీడాకారులకు మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మరియు అడ్వైజరీ కమిటీ సభ్యులు మధుయాష్కి గౌడ్, టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ...క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్టేడియంల అభివృద్ధికి మరియు క్రీడాకారుల నైపుణ్యాభివృద్ధికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించిన విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే ఆ నిధులను విడుదల చేస్తామని, కోచ్‌లు మరియు క్రీడాకారులు అందుబాటులో ఉన్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రం తరఫున ప్రతిభను ప్రదర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుద్దా సత్యనారాయణ, డీఎస్డీవో వెంకటేశ్వరరావు, ఇతర కోచ్‌లు, సమ్మర్ క్యాంప్ క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కొత్తూర్ మండల మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ఆధ్వర్యంలో

**• ఎస్ బి పల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం. మాజీ జెడ్పిటిసి ఎమ్మెస్ శ్రీలత సత్యనారాయణ**





షాద్నగర్ ప్రతినిధి జూన్ 6 నగర నిజం: కొత్తూరు మండలం పరిధిలోని ఎస్.బి. పల్లి గ్రామంలో శుక్రవారం ఎర్ర శ్రీకాంత్, జామకాయల శివ స్మారక క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఎస్ బి పల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో, దివంగత శ్రీకాంత్ మరియు శివ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌కు గ్రామానికి చెందిన ప్రముఖులు, గ్రామ మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో సత్యనారాయణ మాట్లాడుతూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అలాగే, గెలుపోటములను పక్కన పెట్టి, క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు.ఈ టోర్నమెంట్ వల్ల ఎస్.బి. పల్లి గ్రామంలో కొద్ది రోజులు క్రికెట్ సందడి నెలకొననుంది. యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ టోర్నమెంట్ ఒక చక్కటి వేదికగా నిలవనుందని పలువురు కొనియాడారు. ఆర్గనైజర్స్ నరసింహ, కోటయ్య, కన్నయ్య లు టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్ అయిన ఎమ్మె సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో.. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెండే కృష్ణ యాదవ్, కళ్లెం నరసింహారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, జామకాయల కృష్ణయ్య, అంబటి కృష్ణయ్య, అంబటి నర్సింహా, ఆంజనేయులు, తిరుపతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప అభియాన్ నేడు విజయవంతంగా 9వ రోజును పూర్తి చేసుకుంది






ఇబ్రహీంపట్నం, జూన్ 6, (నగర నిజం):వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు పర్యావరణాన్ని సంరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను రైతులకు పరిచయం చేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ నేడు విజయవంతంగా 9వ రోజును పూర్తి చేసుకుంది. "ల్యాబ్ టు ల్యాండ్" సిద్ధాంతంతో రైతులను శక్తివంతం చేయడమే ఉద్దేశంగా ఈ యాత్ర సాగుతోంది.కార్యక్రమంలో భాగంగా నూతన వ్యవసాయ సాంకేతికతలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, పంట దిగుబడులు పెంపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలను పంచుకున్నారు. రైతులతో నేరుగా భేటీ అవుతూ వారి సమస్యలపై చర్చించడమే కాకుండా ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్ర నిపుణురాలు డా. ప్రియా మాట్లాడుతూ, ఈ యాత్ర కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన దేశం రైతుల పట్ల చూపే బద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి రైతు జ్ఞానం, వనరులతో సమృద్ధిగా ఉండేలా చేయడమే మా లక్ష్యం అని తెలిపారు.అగ్రోనమీ శాస్త్రవేత్త డా. బి. భార్గవి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో ప్రజలందరినీ చేరుకునే విధంగా, సముదాయ భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా మరింత విస్తృతంగా కొనసాగుతుంది. గత 9 రోజుల్లో అనేక గ్రామాల్లో రైతులతో జరిపిన సంభాషణలు, పరస్పర సహకారం గణనీయంగా పెరిగాయి అని తెలిపారు.ఎస్ఎంఎస్ విభాగానికి చెందిన డా. గౌతమ్ చౌహాన్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలికంగా వ్యవసాయ ఉత్పాదకత పెరగాలంటే పర్యావరణాన్ని సంరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను అనుసరించడం అత్యంత అవసరం అన్నారు.కేవీకే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. ఎస్. దిలీప్ మాట్లాడుతూ, కేవీకే–సీఆర్ఐడీఏ బృందం, రాష్ట్ర వ్యవసాయశాఖ కలిసి రైతాంగాన్ని స్వయం పూర్ణంగా మారే దిశగా ప్రాంతీయ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము అని వివరించారు.ఈ ప్రచారం ద్వారా రైతులకు ముఖ్యమైన ఖరీఫ్ పంటలపై సాంకేతిక పరిజ్ఞానం, పంట ఎంపిక, ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించడమే కాకుండా, సాయిల్ హెల్త్ కార్డుల ఉపయోగం మరియు ప్రభుత్వ పథకాల వివరాలపై స్పష్టత ఇవ్వడం జరిగింది. రైతు నేతృత్వంలో తీసుకువచ్చే ఆవిష్కరణలను గుర్తించి, తదనుగుణంగా పరిశోధనలు కొనసాగించేందుకు అభిప్రాయాలను సేకరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "ప్రయోగశాల నుండి భూమికి" అనే దృష్టితో చేపట్టిన ఈ అభియాన్ ద్వారా, రంగారెడ్డి జిల్లాలోని మూడు మండలాల్లో మంచాల, ఇబ్రహీంపట్నం, యాచారం – 9 గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అరుట్ల, తిప్పాయగూడ, జపల, కప్పపహాడ్, మంగళపల్లి, షెరిగూడ, మొండిగౌరెల్లి, మొగులవాంపు, యాచారం గ్రామాల్లో సాగిన ఈ కార్యక్రమాల్లో 1226 మంది రైతులు, ప్రజలు పాల్గొన్నారు.





# జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్



కొల్లాపూర్ జూన్ 6 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) :కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు కొల్లాపూర్ పట్టణంలో ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులను దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ పిలుపునిచ్చారు శుక్రవారం శిక్షణా తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతులలో దళితులపై జరుగుతున్న దాడులు దళితులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు దళిత చట్టాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. మతోన్మాద చర్యలతో దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని అంటరానితనం కులవివక్షత అలాగే కొనసాగుతున్నదని దీనిపై భవిష్యత్ పోరాటాలకు ఈ శిక్షణ తరగతులలో రూపకల్పన చేస్తామని అన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను ప్రభుత్వ అధికారులు అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తిని రాజు ఉపాధ్యక్షులు సంజీవ్ సురేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట జూన్ 6 (నగర నిజం)ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ బీర్లు ఐలయ్య 50వ జన్మదిన వేడుకలు యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా జరిగాయి. బోనగిరి నియోజకవర్గం బోల్లేపల్లి గ్రామ నివాసి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియాల అమ్మదాసు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీర్లు ఐలయ్య మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. మిరియాల అమ్మదాస్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలుగెలుచుకున్నట్టుగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తుర్కపల్లి మండలంలో జరిగిన ముఖ్యమంత్రి ప్రజాపాలన సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ని కలిసి కలిశారు. భువనగిరి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# "రైతు ముంగిట శాస్త్రవేత్తలు"




తొర్రూర్, జూన్ 6, (నగర నిజం) :అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తొర్రూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సీనియర్‌శాస్త్రవేత్త డా. వి. సునీత, కీటక శాస్త్రవేత్త డా. ఎస్. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.రాబోయే వానాకాలం పంటల సాగుపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ, డా. సునీత మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. యూరియా వాడకాన్ని గణనీయంగా తగ్గించాలని, పంటల సాగులో సమర్థవంతమైన నీటి వినియోగంపై దృష్టి పెట్టాలని తెలిపారు.డా. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి అవసరాన్ని వివరించడంతో పాటు విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన వరి రకాల గురించి రైతులకు సమాచారం ఇచ్చారు. పంటలకు తగిన కాలానికి అనుగుణంగా సాగు చేయాల్సిన రకాలపై స్పష్టతనిచ్చారు. రసాయన పురుగుమందుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగు ద్వారా ఆదాయ వృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పల్లవి, గ్రామ ప్రతినిధులు, రైతులు, యువకులు పాల్గొన్నారు. చివరిగా, "ఒక బస్తా యూరియా తక్కువ వాడుతాం" అని రైతుల నుంచి శాస్త్రవేత్తలు ప్రతిజ్ఞ చేయించారు.

# రైతులకు సాగుపై అవగాహన కల్పించే కార్యక్రమం




గౌరెల్లి, జూన్ 6 (నగర నిజం):అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని గౌరెల్లి గ్రామంలో రైతులకు సాగుపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మూసి పరివాహక ప్రాంతంలో వానాకాలం వరి సాగు కోసం అనుకూలమైన వరి రకాలపై రైతులకు పూర్తి వివరాలు ఇచ్చారు.వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని, వాటి నివారణ కోసం అనుసరించవలసిన సాంకేతిక పద్ధతులపై వివరించారు. సమర్థవంతమైన పురుగుల నియంత్రణ పద్ధతులు, సమయానుకూలంగా తీసుకోవలసిన చర్యలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ
- దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం
- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా




నల్లగొండ, జూన్,6(నగర నిజం) : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ , ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన

- బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్..



**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 6::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుపేదరాలు బాసమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించింది. ఇట్టి విషయాన్ని తాండూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాడ్డే శ్రీను కి తెలియజేయడంతో అంత్యక్రియల నిమిత్తం కోసం 3వేల రూపాయలను బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తాండూర్ బాలాజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మానవత్వంతో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.**

# శ్రీశ్రీశ్రీ వారాహి ప్రత్యంగిరా శరవేశ్వరాలయం భూమి పూజ కార్యక్రమం



కుకునూరు పల్లి మండలం, జూన్ , 6,(నగర నిజం): మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వారాహి ప్రత్యంగిరా శరవేశ్వరాలయం భూమి పూజ కార్యక్రమం ప్రకృతి వెంచర్ లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందులో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ,వారాహి ట్రస్ట్ చైర్మన్ మమతారెడ్డి , అమరేందర్, లక్ష్మణ్ ,రాజు, కాపర్తి శ్రీనివాస్, కాసం నవీన్ ,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# మెదక్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్.

- పాలనాధికారి రాహుల్ రాజ్ ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేత



మెదక్ బ్యూరో /నగర నిజం:మెదక్ జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్ శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీనీ జిల్లా కలెక్టర్ స్వాగతిస్తూ, అభినందనలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం వేడుకలు









గౌరెల్లి, జూన్ 6 (నగర నిజం): రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని గౌరెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి నిత్యం ప్రత్యేక పూజలు జరిపే ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఘనంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించటం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈసారి కూడా గ్రామస్థుల, కుల పెద్దలు, గ్రామ పెద్దలు, సారథ్యంలో రెండు రోజుల పాటు ఉత్సాహంగా మహోత్సవాలను నిర్వహించారు. గురువారం నాడు పుట్ట మన్ను తెచ్చే, గంగా స్థానమునకు వెళ్ళుట కార్యక్రమంతో ప్రారంభమైన ఉత్సవాలు ఉదయం నుంచి పల్లకీ సేవలు, గ్రామ వటవృక్షానికి చుట్టూ ప్రదక్షిణలు, శోభాయాత్రలు వంటి శాస్త్రోక్త కార్యక్రమాలతో సాగాయి. శుక్రవారం నాడు ప్రధానంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, మంగళవాయిద్యాల మధ్య అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించగా, వేలాది మంది భక్తులు తల్లి దర్శనంతో సాంత్వన పొందారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులైన అశోక్ స్వామి మాట్లాడుతూ, "ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో గౌరెల్లి గ్రామం శాంతిమయంగా అభివృద్ధి బాటలో సాగుతోంది. ఈ మహోత్సవం ద్వారా గ్రామస్థుల ఐక్యత, భక్తిశ్రద్ధలు మరింత బలపడుతున్నాయి. భవిష్యత్తులో ఇంకా విస్తృతంగా మహోత్సవం నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించనున్నాం," అన్నారు.కళ్యాణోత్సవం సందర్భంగా గ్రామంలోనే కాకుండా పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో నిమగ్నమయ్యారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేముల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని తల్లి ఆశీర్వాదం పొందారు. తల్లి ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులకు అన్నదానం, తాగునీరు, ఆరోగ్య బృందాలు సేవలు అందించాయి.ఈ మహోత్సవం గ్రామానికి కొత్త ఉత్సాహం నింపిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకు రావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం, శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో సుభాష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామ సభల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు వింటం వినడం జరిగిందని మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని మరియు దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు..కలెక్టర్ బడిబాట కార్యక్రమాన్నివిజయవంతం నిర్వహించడానికి సహకరించాలని మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని బడిబాట గ్రామసభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రజలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధురానగర్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు.. పట్టించుకోని అధికారులు ..

- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం
- ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో గ్రామాల్లో తిష్ట వేస్తున్న సమస్యలు





రాజేంద్రనగర్, జూన్ 7(నగరనిజం ప్రతినిధి):మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం అన్న చందంగా డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. మధురానగర్ కాలనీలో డ్రైనేజీ నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికార యంత్రాంగం అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ సమస్యలకు కారణభూతమవుతున్నారని ప్రజలు సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ తోపాటు ఆర్బీ నగర్ కాలనీల్లో సమస్యలు తీష్ట వేసాయి. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసి ఏడాది కాలం కావడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజల గోడును పట్టించుకునే నాథుడు కరువయ్యారు. ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో ప్రజలు తమ గోడును ఎవరితో చెప్పుకోవాలో తెలియక అవస్థలు పడుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఏ వీధిలో చూసినా అధ్వానమైన రోడ్లు... పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. జీవో ట్రిబుల్ వన్ నిబంధనల కారణంగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని ఆయా గ్రామాల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదు. అయితే అధికారుల అలసత్వం... అవినీతి కారణంగా శంషాబాద్ లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. సందు సందులో అన్న చందంగా ఎక్కడ చూసినా ఆకాశమే హద్దు అన్న చందంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేకున్నా నిరాఘాటంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. ఫలితం... మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేక అధికారుల పాలన అందుబాటులోకి రావడంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ తోపాటు ఆర్బీ నగర్ కాలనీల్లో ఎక్కడ పడితే అక్కడ డ్రైనేజీ నీరు ముంచెత్తుతోంది.

**● అక్రమ నిర్మాణాలు కాదు... డ్రైనేజీ సమస్యను పట్టించుకోండి**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ ,ఆర్బీ నగర్ కాలనీల్ళో అక్రమ నిర్మాణాల సంగతిని పట్టించుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ
- దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం
- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా




నిజామాబాద్, జూన్, 6 (నగర నిజం) : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ , ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ , అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# చీకుర్తి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




(నగర నిజం ) న్యాల్ కల్. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హెచ్ఎం రేష్మ యాస్మిన్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ,ఉచిత దుస్తులు, డిజిటల్ విద్య ,మధ్యాహ్న భోజనం, ఆటలు మొదలైన కార్యక్రమాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు.గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని, ఆర్థికంగా లబ్ధి పొందాలని ,ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి జీవితాలను నాశనం చేయవద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత పాఠాలు చెప్పడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సుధాకర్, హంస ,రాజేశ్వరి, స్వరూపారాణి, స్వామి, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



**అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బాటసింగారం వ్యవసాయ సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ లెక్కల విట్టల్ రెడ్డి, గౌరెల్లి మాజీ సర్పంచ్ తుడుం మల్లేశ్, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.**

# లైన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్‌లో ఆరోగ్య హాస్పటల్ ప్రారంభం

తుర్కయంజాల్, జూన్ 6 (నగర నిజం) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మెయిన్ రోడ్డుపై లైన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆరోగ్య హాస్పటల్ ను శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ ఆసుపత్రి సామాజిక స్పృహతో కూడిన ఓ గొప్ప ఆవిష్కరణ అని కొనియాడారు. ప్రజల ఆరోగ్య భద్రతే మిషన్‌గా పనిచేస్తున్న ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వైద్య సేవలలో ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ సాయి సతీష్ మాట్లాడుతూ... ఈ హాస్పటల్ 30 పడకల సామర్థ్యంతో, మల్టీ స్పెషాలిటీ సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రూపొందించామన్నారు.ఈ ఆసుపత్రిలో ఐసీయూ, 24/7 అత్యవసర వైద్య సేవలు, ఫార్మసీ, మెడికల్ క్యాంపులు, ఉచిత సర్జరీలు, ఉచిత కంటి ఆపరేషన్లు (కాట్రాక్ట్), ఆర్థో, యూరో, జనరల్ సర్జరీలు, అలాగే కిడ్నీ రాళ్ల తొలగింపువంటి శస్త్రచికిత్సలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా డయాగ్నస్టిక్ టెస్టులు ఇతర ప్రైవేట్ ల్యాబ్‌ల కంటే తక్కువ ధరల్లో చేయబడతాయన్నారు.ఈ ఆసుపత్రి సామాన్య ప్రజలకు, పేదవారికి ఒక ఆశాజ్యోతి లాంటిదని పేర్కొంటూ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ సాయి సతీష్ తో పాటు షెఫర్డ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ రేవూరి సురేష్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రముఖులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఆసుపత్రి సమీప ప్రాంతాల్లో ఆరోగ్య సేవలపై అవగాహన పెంచే ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

# శ్రీ భావికి భద్రేశ్వర దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 6 ::::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని భద్రేశ్వర దేవాలయ సమీపంలో దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ ర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మంచి షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారని, వారికోసం నూతన కాంప్లెక్స్ నిర్మాణంతో వారి కల నెరవేరబోతుందని అన్నారు. అర్హులైన వారికే దుకాణాలు కేటాయించేలా చూడాలని ఆదేశించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చొరవచూపిన రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ను అభినందించారు. అంతకుముందు దేవాలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భద్రేశ్వరున్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**● రైల్వే లైన్‌కు సహాకారం**

తాండూరు నుంచి చించొల్లి వరకు కొత్త రైల్వే ఏర్పాటు కాబోతుందని తెలిసినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ రైల్వే లైన్ నిర్మాణం కోసం పూర్తి సహాకారం అందిస్తామని అన్నారు. ఇందుకు కృషి చేసిన కర్ణాటక ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# చేనేత కుటుంబంలో జరిగిన విషాద సంఘటనపై స్పందించిన కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్



కొయ్యలగూడెం, జూన్ 6 (నగర నిజం):చేనేత కుటుంబంలో జరిగిన విషాద సంఘటనపై స్పందించిన కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, ఆర్థికంగా ఆదుకున్న గొప్ప హృదయాన్ని చాటుకున్నారు.ఈ గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు గోశిక నవ్య ఇటీవల ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. ఆమె మరణాన్ని తట్టుకోలేక ఆమె భర్త గోశిక భాస్కర్ కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనతో వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. విషయం తెలుసుకున్న మాచర్ల సంతోష్ కుమార్ పిల్లలను పరామర్శించి, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాచర్ల సంతోష్ కుమార్‌ను అభినందిస్తూ, ఈ విషయంలో చూపిన మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట వెంకటేష్, ఎర్రగుంట నరసింహ, ఏల మురళి, నామని నరేష్, గోశిక ప్రకాష్, వర్కాల రాజు, గుర్రం శ్రీనివాస్, రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని పరామర్శించిన ప్రేమతో చేతిని కలిపినా వృద్ధురాలు



**● మెకానిక్ శ్రీను**

వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 6 వనపర్తి పట్టణం 22వ వార్డు భగత్ సింగ్ నగర్ కాలని మస్జీద్ రోడ్డు లో నివాసం ఉండే ఖాజాబీ వారి నివాసంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో కాలు విరగటంతో ఇటీవలనే కాలు ఆపరేషన్ చేయించుకొని వారి నివాసనికి వచ్చిన ఖాజాబీ ని వారి నివాసనికి వెళ్లి పరామర్శించి, ధైర్యం గా ఉండాలని చెప్పిన 22వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను.మెకానిక్ శ్రీనుని ప్రేమగా పాలకరించి చేతిని కలిపి మీరు కరోనా సమయంలో చేసిన సేవలు మరువలేనివి అని పాత జ్ఞాపకాలని గుర్తు చేసిన ఖాజాబీ.

# చేగూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి "డిప్యూటీ తహసీల్దార్ రామయ్య, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి జూన్ 6 నగర నిజం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ మండల డిప్యూటీ తహసిల్దార్ రామయ్య , ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్, పేర్కొన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. భూభారతి ద్వారా భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, గ్రామస్తులు చేగూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొనుగుర్తి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పబ్బే మల్లేష్ , మైనార్టీ నాయకుడు ఎంపీ కాలేజ్ గ్రామస్తులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం

7 శనివారం,జూన్,2025

# వనపర్తి పట్టణ,22వ వార్డు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి సరుకులు పంపిణీ చేసిన

- ప్రజా నాయకుడు మెకానిక్ శ్రీను





వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 6 వనపర్తి పట్టణం 22వ వార్డులోని శుక్రవారం నాడు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన 22 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మెకానిక్ శ్రీను. వారు మాట్లాడుతూ ముస్లిం సోదరుల ముఖ్య పండుగలలో బక్రీద్ ఒకటి అని,బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని అన్నారు. అలాగే 22వ వార్డులోని పేద ముస్లిం సోదరులకు వారి నివాసలకు వెళ్లి నేరుగా కలుస్తు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి 70 కుటుంబలకు సేమియా కిట్టు ను అందిచడం జరిగింది. కిట్టులో 1కేజీ చక్కెర, లీటర్ పాలు, సేమియా ప్యాకెట్,కాజు, బాదాం,కిస్మిస్, మునక్క ఉన్నాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ శ్రీను తో పాటు ఏర్వ మహేష్, వజీత్ అలీ ఖాన్, అరీఫ్ ఖాన్, సమీర్, నవాజ్, మీసాల ఆంజనేయులు, మురళి చారి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు ఎంతో మేలు

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



ఇబ్రహీంపట్నం, జూన్ 6 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఏల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ఒక స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించేందుకు నూతన 'చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. రెవెన్యూ సదస్సులలో భూమికి సంబంధిత సమస్యల అర్జీలను స్వీకరించి అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను కొత్త చట్టంలో పొందుపరిచిందని స్పష్టం చేశారు.రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీకి తగు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అర్హులకు రేషన్ కార్డులు, ఫింఛన్లు మంజూరు చేయాలి

- నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి
- ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలి
- ఆరుట్ల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము



ఇబ్రహీంపట్నం, జూన్ 6 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరుట్ల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్నం రాము దుయ్యబట్టారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య



ఇబ్రహీంపట్నం, జూన్ 6 ( నగరనిజం ) : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య, రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షుడు గోధాల శేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఉచిత పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మోదీ సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. అందుకు బీజేపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. 11 ఎండ్లలో మోదీ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవాలని ఖాయం అని వారు జోస్యం చెప్పారు. బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండె శ్రీశైలం, విట్టల్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులకు రేషన్ కార్డులు, ఫింఛన్లు మంజూరు చేయాలి
- నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలి
- బీఆర్ఎస్ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మున్సిపాలిటీ , జూన్ 6 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొంత నాగేశ్వర్ రెడ్డి నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి
- బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి



మొయినాబాద్ మున్సిపాలిటీ, జూన్,6( నగరనిజం ) : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఉచిత పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మోదీ సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. అందుకు బీజేపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. 11 ఎండ్లలో మోదీ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# ముస్లిం సోదరి సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**కాంగ్రెస్ నాయకుడు ,ఎం,డి ఖదీర్**



**మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 06(నగర నిజం) : చిలుకూరు మున్సిపాలిటీ ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకుడు ,ఎం,డి ఖదీర్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మానవత్వానికి ప్రతీక, త్యాగానికి గుర్తుగా నిలిచే పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో శాంతితో నిండిపోవాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఆ యొక్క అల్లాహ్ ఆశీస్సులు ఎల్లపుడూ ప్రజలందరిపై ఉండాలని కోరారు.**

## త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



**మెదక్ బ్యూరో/ నగర నిజం, 06 జూన్-2025 బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని అన్నారు. దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు ఈ పండుగను శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.**

# పలు పాఠశాలల్లో బడిబాట సదస్సు విజయవంతం

### బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు





గద్వాల జిల్లా: నగర నిజం జూన్ 6 జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండల పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగా మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని కొండాపురం . గంగనపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రుల గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు అనంతరం కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిఏటా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం : బడిబయట ఉన్న పిల్లలను చదువులకు దూరమవుతున్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలనేదే ముఖ్య ఉద్దేశం అని అన్నారు అనంతం గ్రామంలో ఉన్న పిల్లలను క్రమం తప్పకుండా గా ప్రతి ఒక్క పిల్లవాడిని పాఠశాలల్లో చేర్పించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి అని గ్రామ పెద్దలకు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు పాఠశాలలు పున ప్రారంభానికి ముందే మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశామని పాఠశాలలు పున ప్రారంభం అయిన తర్వాత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేస్తామని బడి బాట కార్యక్రమం సందర్భంగా గ్రామ పెద్దలకు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి కావున ప్రతి ఒక్క పిల్లవాడిని బడిలో జరిపించే విధంగా అందరు కృషి చేయాలని కోరారు. జులై ఆగస్టు సెప్టెంబర్ నెలలో గ్రామాలలో విద్యార్థులను కాటన్ సీడ్ పత్తి కోసం పిల్లలను పొలాలకు తీసుకొని పోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఎవరు కూడా పిల్లలను పాఠశాలకు దూరం చేయకుండా గా కాటన్ సీడ్ పత్తి కోసం పొలాలకు తీసుకొనిపోకుండగా గ్రామ పెద్దలు విద్యార్థి తల్లిదండ్రులు సహకరించాలని మీ పిల్లలు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు..

### డ్రగ్స్ పై అవగాహన

కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఉన్న యువతకు డ్రగ్స్ పైన కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచన చేశారు అదేవిధంగా ప్రతి ఒక్కరు గ్రామాల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

# బేడ బుడ్గ జంగం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు







హైదరాబాద్ / నగరనిజం : బేడ బుడ్గ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బేడ బుడ్గ జంగం కులానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు ప్రదానోత్సవం నిర్వహించారు. గురువారం బీ.సీ.సీ.ఇ. భవన్. 2వ అంతస్తు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ప్రగతి కాలేజీ పక్కన సుల్తాన్ బజార్ కోటి హైదరాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గగనం మంతప్ప, ఫౌండర్ %ు% వ్యవస్థాపక చైర్పర్సన్ గగనం శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు గగనం శేఖర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ ఆర్ వెంకటేశం, మాజీ డిఎస్పి మాదనం గంగాధర్, హైకోర్టు అడ్వకేట్ రాచూరి శివరాజు, బేడ బుడగ జంగం నెట్వర్క్ కళ్లెం అంజనేయులు, గగనం వెంకటస్వామి, సిరుపాటి వేణు, అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టంతో చదువుపై మక్కువ పెంచుకోవాలన్నారు. అలాగే క్రమశిక్షణ, ప్రణాళిక ముఖ్యమన్నారు సంకల్పం మంచిదైతే విజయం తనంతట తానే దరి చేరుతుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే జీవితంలో ముందు కెళ్లడం పెద్ద పనేమీ కాదన్నారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. అవసరం మేరకే సెల్ఫోన్ వినియోగించాలన్నారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలన్నారు. అనంతరం పదవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బేడ బుడ్గ జంగం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను 76 మందిని ఎంపిక చేసి మొదటి, రెండవ, మూడవ నగదు బహుమతులను అందజేశారు. ప్రశంస పత్రం, మెమొంటోలతో సత్కరించారు బేడ బుడ్గ జంగం సీనియర్ నాయకులకు మెడల్స్, కళాకారులకు మెడల్స్, విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్స్ సీట్లు పొందిన వాళ్లకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో బేడ బుడ్గ జంగం హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు సిరివాటి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పాటి శ్రీనివాసులు, గడ్డం కృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షులు దూపం అంజనేయులు, ఉపాధ్యక్షులు చల్ల వెంకటేష్, కోశాధికారి కోటయ్య, సీనియర్ నాయకులు సిరివాటి రామకృష్ణ, విభుతి నారాయణ తాటికొండ ఆంజనేయులు, కొండపల్లి క్రిష్ణయ్య, మిర్యాల వెంకటయ్య, సోషల్ మీడియా కన్వీనర్స్ వారణాసి శివవర్మ, సిరిగిరి చిత్ర సేన, కార్యదర్శి దుద్దుకురి వెంకటేష్, మహిళా కన్వీనర్స్ సిరిగిరి పారిజాత, గగనం దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

NN NEWS

నగర నిజం

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**